హనుమకొండ : సీతారాములకు మొక్కుతున్న దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులు

హనుమకొండ : సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

శాయంపేట : కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతులు

కాజీపేట : సీతారాముల కల్యాణంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి

రాముని జీవితం అందరికీ ఆదర్శం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్
- జిల్లాలో వైభవంగా రాములోరి కల్యాణం
- ఆలయాలకు భారీగా వచ్చిన భక్తులు
- కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని, కేఆర్ నాగరాజు, మాజీ ఎమ్మెల్యే చల్లా, మాజీ ఎంపీ వినోద్

నమస్తే నెట్‌వర్క్, ఏప్రిల్ 6 : రాముని జీవన విధానం అందరికీ ఆదర్శమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం ఎక్సైజ్ కాలనీ, వడ్డేపల్లి, కాకతీయ కాలనీ, డబ్బాల్, ప్రశాంత్ నగర్‌లోని ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవాలకు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. అలంకార్ చౌరస్తా కాకతీయ కాలనీలోని రామాలయంలో జరిగిన కల్యాణోత్సవంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పాల్గొన్నారు. చారిత్రక వెయ్యి స్తంభాల ఆలయంలో ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో జరిగిన కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. 49వ డివిజన్ రెవెన్యూ కాలనీలో జరిగిన సీతారామ చంద్ర స్వామి కల్యాణంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కాజీపేట డీజిల్ కాలనీలోని అభయాంజనేయ స్వామి ఆలయం, రైల్వే దేవాలయ సముదాయంలో జరిగిన సీతారాముల కల్యాణంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డితో పాటు కాజీపేట స్టేషన్ మాస్టర్ అగ్గి రవీందర్ సతీసమేతంగా పాల్గొన్నారు. శాయంపేట మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో సీతారామ చంద్రస్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి-జ్యోతి దంపతులు హాజరై పట్టువస్త్రాలు సమర్పించారు. శాయంపేటలోని అతి పురాతన మత్స్యగిరిస్వామి ఆలయంలో కల్యాణం వైభవంగా నిర్వహించారు. చైర్మన్ సామల భిక్షపతి-రాజమణి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎల్కతుర్తి మండలంలోని సూరారం, పెంచికల్‌పేట, దామెర, ఎల్కతుర్తి, కేశవాపూర్, దండేపల్లి, గోపాల్‌పూర్ గ్రామాల్లోని ఆలయాల్లో కల్యాణం ఘనంగా నిర్వహించారు. గోపాల్‌పూర్‌లో సుజాతమ్మ-వేణుగోపాలరావు సహకారంతో వేడుకలు ఘనంగా జరిగాయి. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు, గట్లనర్సింగాపూర్, వంగర, కొత్తకొండ, కొప్పూరు, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. కమలాపూర్ మండలంలోని కమలాపూర్, ఉప్పల్, శనిగరం, అంబాల, మర్రిపల్లిగూడెం, భీంపల్లిలో కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. హసన్పర్తి మండలంలో కల్యాణ మహోత్సం వైభవంగా నిర్వహించారు. ఐనవోలు మండలంలోని పంథిని ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం తరపున ఈవో నాగేశ్వర్‌రావు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, తీసుకువచ్చారు. ఒంటిమామిడిపల్లిలో బొడ్రాయి సెంటర్‌లో కల్యాణం నిర్వహించారు. పరకాల పట్టణంలోని సీతారామ చంద్ర స్వామి ఆలయం, భవానీ కుంకుమేశ్వర ఆలయం, మండలంలోని మల్లక్కపేట భక్తాంజనేయ స్వామి ఆలయంలో కల్యాణం ఘనంగా నిర్వహించారు. సీతారామచంద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. ధర్మసాగర్ మండలంలోని ముప్పారం ముఖ్యనాథ దేవాలయం, మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. ముఖ్యనాథ ఆలయంలో చైర్మన్ శివసాని ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్, అక్కంపేట, పెద్దాపురం, లింగమడుగుపల్లి, కొత్తగట్టు గ్రామాల్లో కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. మడికొండ మెట్టుగుట్టపై ఉన్న సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగిన కల్యాణాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ జిల్లా జడ్జి రమేశ్, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఏనుగుల రాకేశ్ వీక్షించారు. ఈవో శేషు భారతి, ఉత్సవ కమిటీ చైర్మన్ పల్లపు అర్జున్ ఉన్నారు. హనుమకొండ శ్రీనివాస కాలనీలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణంలో చైర్మన్ రావుల హరిచరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

పరకాల : సీతారామచంద్ర స్వామి ఆలయంలో కల్యాణంలో పాల్గొన్న భక్తులు

ఎల్కతుర్తి : గోపాల్‌పూర్‌లో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు

హనుమకొండ చౌరస్తా : వెయ్యి స్తంభాల ఆలయంలో రాములోరి కల్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

మడికొండ : కల్యాణానికి హాజరైన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

క్రికెట్ బెట్టింగ్ బుకీ అరెస్ట్

రూ.1.50లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం

బుకీ అరెస్ట్ చూపిస్తున్న ఏసీపీ

సుబేదారి, ఏప్రిల్ 6 : ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న బుకీని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం హనుమకొండ పోలీసు స్టేషన్‌లో ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ఏజెంట్ హైదరాబాద్‌కు చెందిన మోడిశెట్టి నరేశ్, బెట్టింగ్‌లో పాల్గొన్న హనుమకొండకు చెందిన పల్లపు సురేశ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడకు చెందిన గట్టం వీరమణి కుమార్‌కు 2023లో గోవాలో హైదరాబాద్‌కు చెందిన యోగేశ్‌గుప్తా పరిచయం అయ్యాడు. క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్నపుడు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ద్వారా బెట్టింగ్ చేస్తే 9శాతం కమీషన్ ఇస్తానని చెప్పడంతో వీరమణికుమార్ ఓ యాప్‌లో అకౌంట్ ఓపెన్ చేశాడు. వీరమణికుమార్, యోగేశ్ గుప్తా ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహించగా రూ.5కోట్లు వచ్చాయి. వీటిలో రూ.3కోట్లు యోగేశ్ తీసుకున్నాడు. రూ. కోటి ఆట ఆడేవారికి ఇచ్చారు. మిగతా రూ.కోటి వీరమణి కుమార్ తీసుకొని కాకినాడలో ప్లాట్, రెండు వైన్స్‌లు తీసుకున్నాడు. వీరమణి కుమార్‌ను అరెస్ట్ చేసి రూ.రూ.1.50లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హనుమకొండకు చెందిన కేతిరి రంజిత్, హైదరాబాద్‌కు చెందిన బుకి యోగేశ్‌గుప్తా పరారీలో ఉన్నారని ఏసీపీ తెలిపారు.

ముగిసిన అండర్ 19 చదరంగం ఎంపిక పోటీలు

హనుమకొండ, ఏప్రిల్ 6 : వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి చదరంగ ఎంపిక పోటీలు ఆదివారం హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో ముగిశాయి. టీటీడీ మేనేజర్ రఘువీర్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం నిర్వహణ కార్యదర్శి కన్నా మాట్లాడుతూ.. సుమారు 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, బాలుర విభాగంలో గండు రిత్విక్ మొదటి స్థానంలో, రెండో స్థానంలో బొల్లం సాయిజోషిత్, మూడో స్థానంలో అక్షయ్ కుమార్, నాలుగో స్థానంలో చకిలం చరణ్‌రాజ్, బాలికల విభాగంలో మొదటి స్థానంలో తోట జాన్వీ, రెండో స్థానంలో బొమ్మిడిని దీపిక, మూడో స్థానంలో పటూరి వర్షిత, మూడో స్థానంలో కైరంకొండ సహస్ర, నాలుగో స్థానంలో నాగస్వరం కోమలి నిలిచారన్నారు. విజేతలు మంచిర్యాలలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో వరంగల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. చీఫ్ ఆర్బిటర్ శ్రీనివాస్, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

విజేతలతో నిర్వహణ కార్యదర్శి కన్నా

గ్రూప్-1 ర్యాంకర్ తేజస్వినీరెడ్డికి సన్మానం

శాయంపేట, ఏప్రిల్ 6 : గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు, మల్టీజోన్‌లో మొదటి ర్యాంకు సాధించిన మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన జిన్నా తేజస్వినీరెడ్డిని గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ ఆదివారం సన్మానించింది. హనుమకొండలోని ఆమె గృహానికి వెళ్లి గ్రామ అభివృద్ధి కమిటీ తరపున మెమెంటో బహూకరించి సత్కరించారు. త్వరలో గట్లకానిపర్తి గ్రామంలో నిర్మించనున్న గ్రంథాలయ ప్రారంభోత్సవానికి రావాలని కమిటీ సభ్యులు తేజస్వినీరెడ్డిని కోరారు. సీనియర్ జర్నలిస్టు గడ్డం కేశవమూర్తి, గ్రామ అభివృద్ధి కమిటీ కన్వీనర్ బొమ్మకంటి ముత్యాలు, కో కన్వీనర్ బొమ్మకంటి నాగరాజు, సభ్యులు ఒంటెల కుమార్, వెంకటకర్ణాకర్‌రెడ్డి, చంచు రాజు, బొమ్మకంటి కమలాకర్, బొట్ల సురేశ్, భాస్కర్ ఉన్నారు.

గ్రూప్-1 ర్యాంకర్ తేజస్వినీరెడ్డిని సన్మానిస్తున్న గ్రామ అభివృద్ధి కమిటీ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

*I, MOHAMMED ZIYA UR RAHAMAN (Old Name) H.No. 1-6-165, Bapuji Nagar, Kazipet, Mandal & Dist. Hanumakonda-506003 T.G, have Changed my name from MOHAMMED ZIYA UR RAHAMAN TO MOHAMMED ZIYAUDDIN (New Name) S/o MOHAMMED KHAJA MOINUDDIN. for all purposes.
NTW-6580

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

'న్యాయం చేయాలని వేడుకున్నా సీఐ పట్టించుకోలే..'

కమలాపూర్, ఏప్రిల్ 6 : న్యాయం చేయాలని వేడుకున్నా సీఐ హరికృష్ణ పట్టించుకోలేదని మాధన్నపేట గ్రామానికి చెందిన ఆత్మకూరి సురేశ్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఆదివారం కమలాపూర్‌లో మాట్లాడుతూ.. తన మేనల్లుడు తాళ్ల సంతోష్ కుమార్‌కు హసన్‌పర్తి గ్రామంలో గొడవ జరగగా ఇరువర్గాలు మాట్లాడుకున్నారు. అనంతరం తన మేనల్లుడిని మాదన్నపేటకు తీసుకొచ్చాడు. హసన్‌పర్తికి చెందిన బస్సుకూరి వినయ్, సంగినేని శివ, శీలం శివసాయితో పాటు మరికొంత మంది మాదన్నపేటలోని తన ఇంటిపై దాడి చేశారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా సీఐ పట్టించుకోకుండా కాలయాపన చేసినట్లు తెలిపాడు. దీనిపై సోషల్ మీడియాలో పోస్ట్ చేడంతో సీఐ మాధన్నపేటకు వచ్చి విచారణ చేశారు. కాగా, ఈ విషయంపై సీఐని వివరణ కోరగా సురేశ్ ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేశామని, అతడ ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.

జార్జిరెడ్డి వర్ధంతి సభల పోస్టర్లు ఆవిష్కరణ

జార్జిరెడ్డి వర్ధంతి పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 6 : కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేశ్ మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాదం, మహిళలపై లైంగికదాడులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించి పోరాడిన విప్లవ విద్యార్థి నాయకుడు జార్జిరెడ్డి అని గుర్తు చేశారు. పీడీఎస్‌యూ జిల్లా కమిటీ సభ్యులు గణేశ్, రాజేశ్, అనిల్, నాయకులు సాయితేజ, పవన్, సందీప్ పాల్గొన్నారు.

నడక దారి లేక నరకం

- కాజీపేట చౌరస్తాలో రోడ్డు దాటాలంటే సాహసమే..
- అసలే ఇరుకు... ఆపై అడ్డంకులు
- అక్రమణలో ఫుట్‌పాత్‌లు
- ఇబ్బంది పడుతున్న జనం

కాజీపేట చౌరస్తాలో ఇష్టారాజ్యంగా రోడ్డు దాడుతున్న పాదచారులు

కాజీపేట, ఏప్రిల్ 6 : వరంగల్ గ్రేటర్ మహానగర పరిధి, ట్రై సిటీలో ముఖ్య ప్రాంతంగా విరాజిల్లుతున్న కాజీపేట చౌరస్తాలో నడక దారులు లేక ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ నిత్యం ప్రయాణికులు, ప్రజల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. దీంతో చౌరస్తాలో ఒక చోట నుంచి మరో చోటకు నడిచి రోడ్డు దాటి వెళ్లాలంటే ప్రాణ సంకటమే.. ఎటు నుంచి ఏ వాహనాలు దూసుకువస్తాయో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. చౌరస్తాలో నడిచి వేళ్లే వారికి కనీసం నడక దారులు లేక ప్రమాదాల బారిన పడుతున్నారు. కాజీపేటలో కొన్ని చోట్ల ఉన్న పుత్‌పాత్‌లు అక్రమణలో చిక్కుకుపోయాయి. పాలకుల పట్టింపు లేనితనమో, అధికారుల నిర్లక్ష్యం కారణమో తెలియదు కానీ ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా కాజీపేట చౌరస్తాలోని రోడ్లు పూర్తి స్థాయిలో విస్తారణకు నోచుకోలేదు. మడికొండ నుంచి కాజీపేట రోడ్డులో జామామసీదు నుంచి చౌరస్తా వరకు రోడ్డు పూర్తిగా ఇరుకుగా ఉండడంతో వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారం కోసం వచ్చే ప్రజలు తమ వాహనాలను రోడ్డుకు ఇరువైపులా పెడుతున్నారు. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో కాలినడక దారులు లేకపోవడంతో పలువురు ప్రమాదాల బారిన పడిన ఘటనలు కోకొల్లలు. బాపూజీనగర్, సోమిడి, విష్ణుపురి, రహ్మత్‌నగర్ చౌరస్తా నుంచి రైల్వే జంక్షన్, చౌరస్తాకు ఎక్కువ మంది నడకదారిలోనే చేరుకుంటారు. చౌరస్తాతో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో పాదచారుల కోసం సంబంధిత అధికారులు ప్రత్యేకంగా నడకదారి, జీబ్రా లైన్లను ఏర్పాటు చేయించి ప్రయాణికులను నడక నరకం నుంచి కాపాడాలని కోరుతున్నారు.

రోడ్డు మూలల్లో ఆటోల నిలిపివేత..

కాజీపేట చౌరస్తాలో దినదినం పెరుగుతున్న వాహనాల రద్దీతో పాటు చౌరస్తా మూల వైపుల్లో ఆటోలు నిలుపుతుండడంతో ట్రాఫిక్ జామ్ అవుతున్నది. చౌరస్తాలో అన్ని మూలల్లో ఆటోలు ఇష్టరాజ్యంగా నిలపడంతో పాదచారులు నడవడానికి వీలులేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. చౌరస్తాలో సిగ్నలింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ పాదచారులు ఇష్టారాజ్యంగా రోడ్డు దాటుతుంటారు. దీంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాల్సిన ట్రాఫిక్ పోలీసులు కేవలం హెల్మెట్ లేని, రాంగ్ సైడ్, త్రిబుల్ రైడింగ్ చేస్తున్న వాహనదారుల ఫొటోలు తీసేందుకు మాత్రమే ఉత్సాహం చూపిస్తుంటారు. పట్టణంలో ప్రతి రోజు డ్రైంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం, వాహనాలను సీజ్ చేస్తుంటారు.

అసలే ఇరుకు.. ఆపై అడ్డంకులు..

పట్టణంలోని జామా మసీదు నుంచి ఫాతిమా ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు రోడ్డంతా ఇరుకుగా నిత్యం ప్రయాణికుల రాకపోకల రద్దీగా ఉంటుంది. ఈ రోడ్డు పొడవునా వివిధ రకాల దుకాణాలు ఉన్నాయి. సినిమా హాల్, బ్యాంకులు, పాఠశాలలు అధికంగా ఉంటాయి. ఈ రోడ్డులో దుకాణాదారులు ఫుట్‌పాత్‌లపై తమ వస్తువులను ఉంచడం, వాటిని కొనుగోలు చేసేందుకు వచ్చే వాహనదారులు రోడ్డుపై వాహనాలు నిలుపుతుంటారు. ఆ ఫుట్‌పాత్ ముందు రోడ్డును కూరగాయలు, పండ్ల వ్యాపారులు ఆక్రమించుకుని వ్యాపారాలు చేసుకుంటారు. రోడ్డుకు మరోపక్క ఉన్న వాళ్లు చాలా దూరం నుంచి తిరిగి రాలేక అత్యవసర పరిస్థితుల్లో డివైడర్లను దాటి వెళ్తుంటారు. నిత్యం వాహనాల రాకపోకలతో బిజీగా ఉండే రోడ్డును ఇష్టారాజ్యంగా దాటే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి కాజీపేట ప్రాంతంలో అక్కడక్కడ ప్రజలు ప్రధాన రోడ్డును దాటేందుకు నడకదారులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రోడ్డు ఇరుకుగా మారడంతో భారీగా నిలిచిపోయిన వాహనాలు

ప్రమాదాల చౌరస్తాలు..

పట్టణంలోని డీజిల్‌కాలనీ, బాపూజీనగర్ చౌరస్తా, కూరగాయల మార్కెట్, జామామసీదు, చౌరస్తా, రహ్మత్‌నగర్ చౌరస్తా, సిద్ధార్థనగర్, ఫాతిమా జంక్షన్, నిట్ కళాశాల, బంధం చెరువు తదితర ప్రాంతాలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఈ చౌరస్తాల్లో పాదచారులు ఒక వైపు నుంచి మరోవైపుకు వెళ్లాలంటే చాలా సమయం పడుతుంది. వృద్ధులు, దివ్యాంగులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

జీబ్రా లైన్‌లు ఏర్పాటు చేయాలి..

- అంకేశ్వరపు కుమారస్వామి, స్థానికుడు

కాజీపేట వరంగల్ నగరానికి ముఖ ద్వారంగా ఉంది. నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. చౌరస్తా ముఖ్య కూడలి కావడం, వివిధ ప్రాంతాల నుంచి రైల్వే జంక్షన్‌ను వచ్చిపోయే ప్రజలు ట్రాఫిక్ జీబ్రా లైన్ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా రోడ్డు దాటుతారు. అప్పడప్పుడు ప్రమాదాల బారిన పడుతుంటారు. సంబంధిత అధికారులు చౌరస్తాలో జీబ్రా లైన్‌లు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలి.

రేపు బాక్సింగ్ ఎంపిక పోటీలు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 6 : ఈ నెల 8వ తేదీన హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలోని బాక్సింగ్ హాల్లో 7వ యూత్ అండర్-19 మెన్ అండ్ ఉమెన్ బాక్సింగ్ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు హనుమకొండ, వరంగల్ జిల్లాల బాక్సింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పోతరాజు రాజేందర్ తెలిపారు. జనవరి 1, 2007 నుంచి డిసెంబర్ 31, 2008 మధ్య పుట్టిన వారు అర్హులన్నారు. క్రీడాకారులు ఆధార్‌కార్డు, బర్త్ సర్టిఫికెట్, స్టడీ బోనోఫైడ్, 2 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, రూ.300 ఎంట్రీ ఫీజుతో పాటు జిరాక్స్ కాపీలు కూడా తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఎంపికైన బాక్సర్లకు ఈ నెల 11, 12వ తేదీల్లో సికింద్రాబాద్ లాలాపేటలోని జయశంకర్ మున్సిపల్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని, వివరాలకు 9959711609 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు

హసన్‌పర్తి, ఏప్రిల్ 6 : హసన్‌పర్తి సబ్ డివిజన్ పరిధిలోని చింతగట్టు రూరల్ సెక్షన్ ఆఫీస్, నాగారం సబ్‌స్టేషన్ ఆవరణలో సోమవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు టీజీఎన్‌పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాలచారి, ఏడీఈ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, ఓల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, మీటర్ల మార్పు, నూతన మీటర్ల మంజూరుపై ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, ఏప్రిల్ 6 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌ఈసీ, సోమిడి సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 8.30 నుంచి 10.30 గంటల వరకు దర్గా, హౌసింగ్ బోర్డు కాలనీ, బియాబానీనగర్, గాంధీనగర్, బీజేపీ క్వార్టర్స్, భీంనగర్, ఈఫీఎఫ్ ఆఫీస్ రోడ్డు, బాపూజీ నగర్, బాలాజీనగర్, వెస్ట్‌సిటీ, సోమిడి టౌన్, సుంచు అశోక్ డీటీఆర్, గణేశ్ స్వీట్ షాప్, సెయింట్ థామస్ స్కూల్, ఉప్పలయ్య హోటల్ మెయిన్‌రోడ్డు ఏరియాల్లో, భట్టుపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు కడిపికొండ, రాజీవ్ గృహకల్ప, కడిపికొండ టౌన్, సూర్యకుటీర్, బోడగుట్ట, అయోధ్యపురం, కలెక్టరేట్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 11గంటల వరకు శాంతినగర్, సబేదారి, పోస్టర్ కాలనీ, ఎక్సైజ్ కాలనీ, అదాలత్ జంక్షన్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

నేడు బల్దియాలో గ్రీవెన్స్

వరంగల్, ఏప్రిల్ 6 : మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి ఒంటి గంట వరకు నగర ప్రజల నుంచి గ్రీవెన్స్‌లో వినతులు, ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. ప్రజలు గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు.

16న సాహిత్య-సంగీత సమ్మేళనం

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 6: తెలంగాణ రాష్ట్ర కవుల సంక్షేమ సమాఖ్య అండ్ ఏకశిలా కరోకే క్లబ్ సంయుక్తంగా ఈ నెల 12న హనుమకొండ పద్మాక్షి గుడి దారిలోని డాక్టర్ బండారు జగదీశ్‌బాబు కళా నిలయంలో సాహిత్య-సంగీత సమ్మేళనం నిర్వహించనున్నట్లు ప్రముఖ కవి సిరాజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభం కానున్న కార్యక్రమంలో గజవెళ్లి నరసింహస్వామి దంపతులకు సాహిత్య, సంగీత సత్కారం అందజేస్తామని, ఇందులో 'కవి సామాజిక వేత్తేనా...?' కవితాంశంగా తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో 15 మంది కవులు పాల్గొంటారని, అధిక సంఖ్యలో సాహితీవేత్తలు, కవితాభిమానులు హాజరు కావాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి : మాజీ ఎమ్మెల్యే రాజయ్య

వేలేరు, ఏప్రిల్ 6 : ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రాజయ్య కోరారు. ఆదివారం మండలంలోని గుండ్లసాగర్ గ్రామంలో పార్టీ నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రజతోత్సవ సభకు కార్యకర్తలు, శ్రేణులు భారీగా తరలిరావాలన్నారు. మండల ఇన్‌చార్జి భూపతిరాజ్, మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ..

ధర్మసా